RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 4 మార్చి 2025
quicktodaynews.com


## ఎన్టీఆర్ ఘాట్ వద్ద కారు బీభత్సం



**హైదరాబాద్, మార్చి 3 (క్విక్ టు డే న్యూస్):**
ఎన్టీఆర్‌ఘాట్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఓ కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న కారు ఫుట్ పాత్‌పైకి ఎక్కింది. అయితే రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభంతో పాటు రెండు చెట్లు ధ్వంసమయ్యాయి. గత అర్ధరాత్రి సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఫుట్ పాత్‌పై ఉన్న కారును అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. కారు నెంబర్ ఆధారంగా వాహనం ఎవరిది అనే దానిపై ఆరా తీస్తున్నారు పోలీసులు. కారు 120 కిలోమీటర్ల స్పీడు పైగానే కారు వచ్చి డివైడర్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో ఎవరైనా ఉండి ఉంటే ఎంతటి ఘోరం జరిగేదని చర్చించుకుంటున్నారు. రెండు భారీ చెట్టు ధ్వంసమయ్యాయంటే కారు ఎంత వేగంగా వచ్చిందో అర్థం చేసుకోవచ్చని జనాలు చెప్పుకుంటున్నారు.

## చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

### పోటీపడి చికెన్ వంటకాల ఆరగింపు

**రాజమండ్రి, మార్చి 3 (క్విక్ టు డే న్యూస్):**
బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనుహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలను తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్డు అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్య స్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చాలామంది చికెన్ చినడం మానేశారు. అయితే ప్రజలు ప్రస్తుతం కోడి మాంసం, గుడ్లు ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చని అధికారులు చెబుతున్నారు. వైరస్ 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చనిపోతోందని.. ఇంట్లో గుడ్లు, మాంసాన్ని 100 సెంటిగ్రేడ్ వరకు ఉడికిస్తాం కాబట్టి తినటంతో ఎలాంటి సందేహం లేదని అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల గుంటూరులోనూ చికెన్ మేళాకు ప్రజలు ఎగబడ్డారు. హైదరాబాద్‌లోనూ ఇదే పరిస్థితి . చికెన్ తినడం వల్ల బర్డ్‌ఫ్లూ రాదని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు కారులో మంటలు

### ప్రయాణికులు దిగడంతో తప్పిన ముప్పు

**యాదగిరిగుట్ట, మార్చి 3 (క్విక్ టు డే న్యూస్):**
గజ్వేల్ నుంచి భువనగిరి వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తం కావడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. యాదగిరిగుట్టకు దైవ దర్శనం కోసం కొందరు కారులో బయల్దేరారు. తుర్కపల్లి సమీపంలోకి రాగానే కారు ముందు భాగం నుంచి పొగలు వచ్చాయి. ఇది గమనించిన డ్రైవర్.. కారులోని ప్రయాణికులను అప్రమత్తం చేశారు. అందరూ వెంటనే కారులోంచి దిగిపోవడంతో ముప్పు తప్పింది. ఘటనపై స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజిన్‌తో అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎవరికైనా ప్రమాదం జరిగిందా? అని ఆరా తీశారు.

## ఎల్ఆర్ఎస్‌లో 25 శాతం రిబేట్‌ను సద్వినియోగం చేసుకోండి

### బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ

**బోడుప్పల్, మార్చి 3 (క్విక్ టుడే న్యూస్):**



ఈనెల 31లోపు ఎల్ఆర్ ఎస్‌లో 25 శాతం రిబేట్‌ను సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ. శైలజ కోరారు. సోమవారం ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ఎస్) దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగ వంతం చేయడానికి చర్యలు తీసుకునేందుకు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీని అందిస్తోందనీ తెలిపారు .బి ఎం సి పరిధిలోని అర్హులైన దరఖాస్తు దారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కమిషనర్ కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ను వేగ వంతం చేయడానికి బీఎంసీ అనేక చర్యలు తీసుకుంటోం దనీ అన్నారు. ఇందులో విస్తృ త ప్రచారం, కాల్ సెంటర్ మరి యు హెల్ప్ డెస్కల ఏర్పాటు ఉన్నాయి. నిషేధిత భూములు మరియు నీటి వనరులకు 200 మీటర్ల వెలుపల ఉన్న ప్లాట్లను తక్షణమే గుర్తించి, 2025 మార్చి 31 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఎల్ 1 లాగిన్‌లో వెరిఫికేషన్ కోసం 7506 ప్లాట్లు అందు బాటులో ఉన్నాయి. ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం 27 మంది వార్డు అధికారులను పంపించారు. 2431 ప్లాట్లకు ఫీజు ఆమోదం పౌరులకు పంపించారు. పౌరులకు అవగాహన కల్పించేందుకు సహాయ కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసు కున్న దరఖాస్తుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరా రు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారు లు, ఆపరేటర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లు, రిసోర్స్ పర్సన్స్ (ఆర్ పి లు) మరియు దేవలపర్లు పాల్గొన్నారు.

# ల్యాండ్ పూలింగ్ ముసుగులో భూమి మార్పిడి?


### దేశపాత్రునిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో ఇష్టారాజ్యం!

### ప్రభుదాస్ కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోలేని అధికారులు


**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**
అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, దేశపాత్రునిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల ల్యాండ్ పూలింగు ముసుగులో వ్యాపారం చేయాలనుకుంటే కాదేది అనర్హం అంటున్నారు. అయినను పోలీస్ కానిస్టేబుల్ తన అధికారంతో దొడ్డి దోవన కోట్లాది రూపాయలు సంపాదించుకునేందుకు ఒకరి పేరు మీద ఉన్న భూమి ల్యాండ్ పూలింగ్లో ఇంకొకరి పేరు మీద మార్చేశారు. ఒక ఎకరం పదనాలుగు సెంట్లు భూమిని కూడా మింగేశారు. ల్యాండ్ మాఫియా సామ్రాజ్యం మారుమూల ఉన్న గ్రామ ప్రాంతాలకు కూడా విస్తరించింది. వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, దేశపాత్రునిపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో గల 368–8 సర్వే నెంబరులో భూమి గతంలో ప్రభుత్వ భూమిగా రికార్డులో ఉన్నది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆ భూమిని భూమిలేని నిరుపేదల జాబితా కోటాలో డిక్కల చిన్నోడు నరసమ్మ పేరున జీవనోపాధి కోసం నిబంధనల ప్రకారం డిఫారం పట్టాను మంజూరు చేసియున్నారు. ఫారం –3 అసైన్మెంట్






LAND POOLING OWNERSHIP CERTIFICATE

రికార్డు ప్రకారం 22 A అసైన్మెంట్ రిజిస్టర్ ప్రకారం డెక్కల బాబురావు పేరున వున్నాది పరవాడ మండలం లోని దేశపాత్రునిపాలెం గ్రామంలో వైస్సార్సీపీ ప్రభుత్వం ఉడా ల్యాండ్ పూలింగ్ జీవోఎంఎస్ నెంబర్ 72 ప్రకారం రైతుల వద్ద నుండి అతుకుబడిన పట్టాలను భూ సేకరణ చేసియున్నారు. భూ సేకరణ నిమిత్తం ఆ భూమిపై తన తండ్రికి హక్కు లేని వారిదీ





తన తండ్రిదీ గా చూపించి తన తండ్రి అయిన డెక్కల చిన్నారావు తండ్రి నరసింహంగారెవిన్యూఅధికారులకు చేతువాటం ముట్ట చెప్పి తనకున్న పోలీసు అధికారాన్ని చూపించి బైపించి నయానో భయానో చేసి తన తనది కాని దాన్ని తన తండ్రి పేరు మీద LPOC పట్టాను సృష్టించి కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి గండి కొట్టినారు తనకున్న పోలీస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఒక ఎకర పద నాలుగు సెంటులకు 1026 గజాలు చొప్పున మంజూరు చేయించింది ప్రభుత్వం ఎల్‌పీఓసీ పట్టాలు ప్రభుత్వ గైడ్లెన్స్ ప్రకారం మంజూరు చేసి ఉన్నారు. కానీ అక్రమ సంపాదన కోసం కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అధికారులు ఎదుట నిజాలను దాచిపెట్టి లేఔట్లు వేసి విగ్రహాలు జరిపించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. లేఅవుట్ కి అనుమతి మంజూరు చేయాలంటే, ఆ భూమి పైకి రెవెన్యూ అధికారులు వెళ్లి వాస్తవాలను నివేదిక రూపంలో అందజేయాలి, కానీ కొందరు రెవెన్యూ అధికారులు రియాల్టర్లు మాయలో పడి వాస్తవాలను వక్రీకరించి తప్పుడు నివేదికలు ఇవ్వడంతో, ఇతరులకు కేటాయింపబడిన భూముల్లో కూడా హుడా లేఔట్ ముసుగులో రియల్ ఎస్టేట్లో వెలుతున్నాయి. తప్పుడు నివేదికలతో హుడా ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మనల్ని ఎవడ్రా ఆపేది?

### మన ప్రభుత్వం మన ఇస్తారాజ్యం

### నాడు అక్రమం నేడు సక్రమం

### తొలగించిన నిర్మాణం మళ్లీ ప్రారంభం

### వీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్

**విశాఖ, ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్):**
అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడా పంచాయతీ సర్వే నంబర్ 406 డి పట్టా భూమి లో





అక్రమంగా నిరిమిస్తున్న ఇల్లుపై కొనుక్కున్న వారిని "బలి "చేసేందుకు "డోర్లు " తెరిచిన జనసేన కండువా. రాజకీయంగా ఎదగాలి అనుకుంటున్న నాయకులు ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా కృషి చేయాలి, కానీ దానికి విరుద్ధంగా పెదముషిడివాడా పంచాయతీలో జనసేన లో ఉన్న ఇద్దరు నాయకులు ఎక్కడ "డి ఫారం" ల్యాండ్ ఉన్న అవి అమ్ముకుని సొమ్ములు చేసుకుంటున్నారు.ఇక్కడ వరకు బానే ఉన్న బంజరి భూమిలో ఇల్లు కట్టుకోవడానికి వారి వద్ద నుండి 2 లక్షల రూపాయలు చెల్లిస్తేనే గానీ వారికి సహకరించడం లేదు. పైగా మీకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మీరు కట్టుకునేలా రెవున్యూ అధికారులతో మాట్లాడి కట్టిస్తాం అని హామీ ఇస్తున్నారు.విరురువురికి తొత్తులుగా రేవున్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. నాడు అక్రమం అన్న అధికారులు నేడు సక్రమం ఎలా అయింది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డి పట్టా భూములు కబ్జా చేసి ఫ్లాట్ లు వేసి అముకోవడం చట్ట రిత్యా నేరం అటువంటి వారిపై చర్యలు తీసుకోకపోగా వారికి రెవిన్యూ అధికారులు ఊడిగం చేయడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా 406 సర్వే నంబర్ బంజారి భూమిలో కడుతున్న ఇళ్లపై రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోతే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి డిమాండ్

**కేసముద్రం, మార్చి 3 (క్విక్ టుడే న్యూస్):**
మహబూబాబాద్ జిల్లాలో వివిధ క్వారీల్లో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ లో భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కేసముద్రంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని వివిధ రకాల క్వారీల్లో సూపర్వైజర్లు, మిషన్ ఆపరేటర్లు, మిషన్ హెల్పర్లు, డెరిక్ క్రేన్ ఆపరేటర్లు, డంపర్, టిప్పర్ డ్రైవర్లు, జాకీ లేబర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ప్రమాదకరమైన ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీ షూలు వంటి వాటిని ఇవ్వకుండా పనిచేయిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మిక చట్టాల నిబంధనలను క్వారీల్లో పాటించడంలేదని ఆరోపించారు. కొన్ని క్వారీల్లో బండరాళ్లను పేల్చేందుకు అనుమతి లేకున్నప్పటికీ ఇష్టారాజ్యంగా భారీ పేలుళ్లతో బండరాళ్లను పగులగొడుతున్నారని అన్నారు. దీనివల్ల చుట్టుపక్కలనున్న ప్రజల ఇళ్లలోని సామాగ్రి కదులుతూ భయభ్రాంతులకు గురవుతున్నారని, కొన్ని ఇళ్లగోడలకు పగుళ్లు వస్తున్నాయని తెలిపారు. ప్రతి క్వారీలో కార్మికుల



రక్షణ చర్యలు తీసుకునే, నిబంధనలను పాటించే విధంగా మీరు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కార్మికుల సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలనే తెలియకుండా పోతోందని, ప్రతీ క్వారీలో సంబంధిత అధికారి పేరు, సెల్ నెంబరు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్ ఉన్నారు.